# ఆరాధన

ధార్మిక మాసపత్రిక

ఫిబ్రవరి, 2011

వెల : రూ.10/-



దేవాదాయ ధర్మాదాయశాఖ, ఆంధ్రప్రదేశ్

# దివ్యవనాలు - విశిష్టత 4



జె. వేదిమాధవి
నేచురాలజిస్ట్

శ్రీ భగవదానువాచ
ఊర్ధ్వమూలమధశ్శాఖమ్
అశ్వత్థం ప్రాహురవ్యయమ్।
ఛన్ దాంసి యస్య పర్ణాని
యస్తం వేద స వేదవిత్।।

**'యత్ర నక్షత్రవనం, తత్ర కురుతే రక్షణం'**



ఈ భూమి మీద ఉన్న ప్రతి మొక్క ప్రత్యేకమైనదే మరియు ఒక నిర్దిష్టమైన ఉద్దేశం కలిగి ఉన్నది. మన భూమి ఈ సమస్త విశ్వం ఇంకా సౌర కుటుంబంతో మొక్కల ద్వారా అనుసంధానం చెంది ఉంటుంది. మనం ఎరుకతో ఉన్నా లేకున్నా ప్రతి మొక్కా మన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక పరిధులను ప్రభావితం చేస్తాయి. మనం పుట్టిన సమయం బట్టి 27 జన్మ నక్షత్రాలు ఉన్నాయి. (అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి,... ఉత్తరాభాద్ర, పూర్వాభాద్ర, రేవతి) ఆ 27 నక్షత్రాలకు సంబంధించి 27 చెట్లు ఉన్నాయి. ఎక్కడ ఈ 27 నక్షత్రాలు ఉన్నాయో, అక్కడ ఉన్న అందరికీ రక్షణనిస్తాయి. మన సంబంధిత చెట్టు క్రింద నిత్యం ప్రదక్షిణ గాని, ధ్యానంగాని చేయటం వల్ల మనకున్న వ్యాధులు నివారింపబడి, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఉన్నతి కలిగిస్తాయి.)

*(గత సంచిక తరువాయి)*

## మీ వృక్షం ఏది?

### 7. పునర్వసు నక్షత్రం - వంశీ వృక్షం

| | | |
|---|---|---|
| సంస్కృత పేరు | : | 'వంశీ' |
| శాస్త్రీయ పేరు | : | 'బేంబూసా' |
| ప్రాంతీయ పేరు | : | 'వెదురు' |
| ఆంగ్లంలో | : | 'బేంబు' |



**ఔషధ గుణాలు :** లెప్రసి, చర్మవ్యాధులు, మూత్ర సంబంధ వ్యాధులు, నులి పురుగులు మొదలగు వాటి నివారణ.

### 8. పుష్యమి నక్షత్రం - అశ్వత్థ వృక్షం

మూలతో బ్రహ్మరూపాయ
మధ్యతో విష్ణురూపిణే
అగ్రతః శివరూపాయ
వృక్షరాజాయతే నమః

| | | |
|---|---|---|
| సంస్కృత పేరు | : | 'అశ్వత్థ' |
| శాస్త్రీయ పేరు | : | 'ఫైకస్ రెలీజియోస' |
| ప్రాంతీయ పేరు | : | 'రావి' |
| ఆంగ్లంలో | : | 'పీపల్' |



**ఔషధ గుణాలు :** చర్మవ్యాధులు, కాలిన గాయాలు, లెప్రసీ, కీళ్ళ నొప్పులు, వ్యసనాలు మొదలగువాటి నివారణ.



చితి ప్రాణం పోయినవాడ్ని దహిస్తుంది. చింత ప్రాణం ఉండగనే దహిస్తుంది.

# దేవారామాలు

**ఆలయం నిర్మించి అందులో దేవుడిని ప్రతిష్ఠించితే అది దేవాలయము.**
**భగవంతుని ప్రతీకలుగా విగ్రహాలకు బదులు చెట్లు నాటితే అది దేవారామం.**

రామాయణ, మహాభారత, భాగవతాది పురాణాలలో ఎన్నో దివ్యవనాల ప్రస్తావన ఉంది. చిత్రకూటం, కిష్కింధ, ద్వైతవనం, ఖాండవవనం, దండకారణ్యం, పంచవటి, అశోకవనం, మధువనం, బృందావనం మొదలగునవి. ప్రకృతికి పరమాత్మునికి అవినాభావ సంబంధముంది. నిజానికి వారిద్దరు వేరు కాదు. ఒక్కొక్క చెట్టు ఒక్కొక్క దేవునికి ప్రీతిపాత్రమయినది. ఆదారంలో ఉన్న కొన్ని వనదేవతా తోటలను గురించి విపులముగా తెలుసుకుందాము.

## పంచవటి

పంచ - ఐదు; వటి - వృక్షాలు

శ్రీరాముడు, సీతా లక్ష్మణ సమేతంగా వనవాస కాలములో, భరద్వాజ ముని సూచన మేరకు ఈ ఐదు దివ్యవృక్షాల నడుమ పర్ణశాలను నిర్మించుకోవటం జరిగింది.

**1. మర్రిచెట్టు (ఫైకస్ బెంగాలేన్సిస్)**




**3. మేడి చెట్టు : (ఫైకస్ గ్లోమరేట)**




**2. రావి చెట్టు : (ఫైకస్ రెలిజిఒస)**




**4. సీత అశోక : (సరాకా ఇండికా)**




**5. మారేడు : (ఏజిల్ మార్మెలోస్)**




ఈ ఐదు దివ్యవృక్షాలు ఎక్కడ ఉంటాయో అక్కడ శక్తి క్షేత్రం. రక్షణ కవచంలా ఏర్పడుతుంది. సరైన ఆలోచనా దృక్పథాన్ని ఇస్తాయి. సీతారామలక్ష్మణులు నివాసముంటారు. (సశేషం)

* ఔషధ గుణాలు సూచనమాత్రంగా ప్రస్తావించటం జరిగింది. వైద్యుని సంప్రదించి వాటిని ఉపయోగించ ప్రార్థన.



మనస్సులో వైరాగ్యమేర్పడితే ఇక తపస్సుతో ప్రయోజనమేమిటి?